



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 10 జూలై 2025

పేజీలు - 11

# తడబడుతున్న.. సేనాని!

## పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టని పవన్

- క్షేత్రస్థాయిలో బలపడని జనసేన
- జనసైన్యం ఫుల్.. కమిటీలు నిల్
- మొదలైన అసంతృప్తి.. టీడీపీకి ఊడిగం చేయాల్సిందేనా?
- బహిరంగ విమర్శలతో రోడ్డెక్కుతున్న జనసేన నేతలు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

2014లో ఏర్పాటైన జనసేన పార్టీ 11 ఏళ్ళ ప్రస్థానానికి చేరుకుంది. మార్చి 14న ఆపార్టీ ప్లీనరీ కూడా నిర్వహించుకుంది. 2024 ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గెలిచి ఏపీలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. అయితే నేటికి సంస్థాగతంగా బలపడేందుకు ఆపార్టీ ఏమాత్రం ప్రయత్నించడం లేదు. బలమైన క్యాడర్ ఉన్నా క్షేత్రస్థాయిలో ఆపార్టీకి నిర్మాణం లేదు. రాష్ట్ర స్థాయిలో కొంత మందికి పార్టీ పదవులు కట్టబెట్టినా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీలు లేవు. పార్టీ అధినేత కూడా సంస్థగత నిర్మాణంపై దృష్టి పెట్టడం లేదు. దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నారు. దీనిపై పార్టీ శ్రేణుల్లో అసమ్మతి ప్రారంభమైంది. లక్షల్లో సభ్యత్వాలు చేసినా కనీసం పార్టీ పదవులు కూడా తమకు కట్టబెట్టకుండా టీడీపీకి ఉడిగం చేయిస్తున్నారని మండిపడుతున్నారు. జిల్లాలోని మైదుకూరు నియోజక వర్గానికి చెందిన జనసేన నేతలు మొదటిసారి బహిరంగంగానే విమర్శలకు దిగారు.

‘ జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం నిత్యం బిజీగానే ఉంటున్నారు. తాను ఒక పార్టీ చీఫ్ అన్న విషయాన్ని ఆయన అప్పుడప్పుడు మర్చిపోతున్నట్లు కనిపిస్తోంది. పార్టీ క్యాడర్‌తో టచ్ మి నాట్ గా వ్యవహరిస్తే జరుగుతున్న విషయాలు ఎలా తెలుస్తాయని ఆపార్టీలోని కొంత మందినేతలు ప్రశ్నిస్తున్నారు. ’



ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. మూడు పార్టీలు ఇదే సమయంలో సొంతంగా తమ బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసాయి. టీడీపీ మహానాడు ద్వారా పార్టీలో జోష్ నింపింది. బీజేపీ కూటమి పైన పట్టు బిగించింది. తమ నేతలకు పదవులు ఇప్పించుకోవటం లో మాట నెగ్గించుకుంటోంది. సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. ఇక, పవన్.. పార్టీ పరంగా ఎలాంటి ప్రధాన నిర్ణయాలు లేవు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై అధినేత పవన్ దృష్టి సారించడం లేదు. కేవలం ఆయన ఇమేజ్ మీదనే పార్టీ మనుగడ సాగుతోంది. 2014లో ప్రారంభమైన పార్టీ 11 ఏళ్ళ ప్రస్థానానికి చేరుకుంది. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఒక సీటుతో సరిపెట్టుకున్నా, 2024 ఎన్నికల్లో మాత్రం కూటమిలో భాగమై 21 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసి నూరు శాతం స్ట్రైక్‌రేట్ సాధించింది. రాష్ట్రంలో అతిపెద్ద మిగతా 2పేజీలో

### ఉచిత ఇసుక పేరుతో పెన్నా నదిని

# తోడేస్తున్నారు

### పెన్నా నదిలో అడుగంటిపోతున్న భూగర్భ జలాలు

### క్వారీ లేకపోయినా పెన్నా నది తోడేస్తున్నారు

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:



2లో

### జాతీయ వర్క్‌షాప్‌కు

# హాజరైన కలెక్టర్

కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి సన్మానం



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

న్యూఢిల్లీలో భారత ప్రభుత్వ బొగ్గు, ఖనిజ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో జిల్లా ఖనిజ క్షేత్ర నిధి సంస్థల నిర్వహణ పై జాతీయ స్థాయిలో జరిగిన వర్క్ షాప్ కు వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరుఅయ్యారు. బుధవారం నిర్వహించిన ఈ వర్కుషాపులో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, భారత ప్రభుత్వ ఖనిజ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డిఎల్ కాంతారావు, వివిధ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లు మరియ గనులు మరియు భూగర్భ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ వర్కు షాపు యందు ..మిగతా 2పేజీలో

# కుందూకు వరద నీరు

### ఆనకట్ట నుండి3,200 వేల క్యూసెక్కుల నీరు

### పరిశీలించినకెసికెనాల్ అధికారులు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం రిజర్వాయర్ నిండి అక్కడి నుంచి వస్తున్న బ్యాక్ వాటర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కుందూనది లోకి వరద నీరు ప్రవహిస్తోంది బుధవారం కెసి కెనాల్ మైదుకూరు సబ్ డివిజన్ డిఈ చిన్న పుల్లయ్య ఏఈ జమాల్ వల్లి జిల్లా సరిహద్దులోనిరాజోలు ఆనకట్ట నుంచి కుందూనదికి వస్తున్న వరద నీటిని పరిశీలించారు సాయంత్రం కుందూనదిలోకి3,200 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని తెలిపారు శ్రీశైలం రిజర్వాయర్ ..మిగతా 2పేజీలో

# నేడు మెగా పీటీఎం 2.0

**సుందరంగా ముస్తాబైన పాఠశాలలు కళాశాలలు**

**జిల్లా వ్యాప్తంగా 2821 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,152 ప్రభుత్వ,, ప్రవేటు జూనియర్ కళాశాలలో నిర్వహణ**

**2.91 లక్షల మంది విద్యార్థులు,13వేల మంది టీచర్లు హాజరు**

వార్త 2 పేజీలో

# జాతీయ వర్క్ షాప్‌కు హాజరైన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా చర్చించబ డిన నాలుగు అంశాలో ఒక్కటైనా జిల్లా ఖనిజ క్షేత్ర నిధి సంస్థల నిర్వహణకై ప్రణాళిక, అమ లు అనే అంశం పై నియమించిన కమిటి లో జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తోపా టు ఇతర రాష్ట్రాల కలెక్టర్ లు ఇచ్చిన ప్రజెం టేషన్ అంశాలకు ఈ వర్క్ షాపు నందు పాల్గొన్న సభ్యుల నుండి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా భారత బొగ్గు మరియు గనుల మంత్రిత్వశాఖ వారు వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి గారిని జ్ఞాపికతో సత్కరించడం జరిగినది.

## శిక్షణ పొందిన మధ్యవర్తులకు వర్క్‌షాప్




**కడప క్రైమ్ – మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థ అమరావతి, మీడియేషన్ కన్సి లేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశానుసారంగా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎల్ వెం కటేశ్వరరావు సూచనల మేరకు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ కె.ప్రత్యూష కుమారి న్యాయ సేవా సదన్ కడప నందు శిక్షణ పొందిన మధ్యవర్తులకు (న్యాయవాదులు) బుధవారం ఒకరోజు వర్క్‌షాప్/ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ ట్రైనర్ లు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ ప్రతిష్టంభనలు, రాజీ ఒప్పందాలను అధిగమించడం, ఆధునిక మధ్యవర్తిత్వ సవాళ్లను నావిగేట్ చేయడం, ప్రతిష్టంభన రకాలు, కేస్ స్టడీస్, గ్రూప్ యాక్టివిటీ, అధునాతన సాధనాలు, రోల్ ప్లే ఫెసిలిటేటర్లు, చట్టబద్ధంగా మంచి ఒప్పందాల నిర్మాణం అస్పష్టమైన భాషా ఆపదలను నివారించడం, నమూనా ఒప్పందాలను రూపొందించడం, బహుళ పార్టీ సాంస్కృతిక ఒప్పంద వ్యూహాలు, తరగతులను అనుకూలీకరించడం, పీర్ సమీక్ష మరియు అభిప్రాయ సెషన్ మొదలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కం సీనియర్ ట్రైనర్ అనూష సక్సేనా( న్యూఢిల్లీ), అడ్వకేట్ కం సోషల్ వర్కర్ కం సీనియర్ ట్రైనర్ మిస్ మీనా కేర్ (మధ్యప్రదేశ్) శిక్షణ పొందిన మధ్యవర్తులు (న్యాయవాదులు) పాల్గొన్నారు.

# నేడు మెగా పీటీఎం 2.0

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ నెల 10న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహణకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పురయ్యాయి. జిల్లాలోనీ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సుందరంగా ముస్తాబయ్యాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రతి పాఠశాల కళాశాల నుండి 2 నిమిషాలు వీడియోగ్రఫీ రెండు ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేశారు. ఆయా పాఠశాల ల్లో కళాశాలలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రముఖులు,మేధావులు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా 2821 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు 2.91 లక్షల మంది విద్యార్థులు 13,000 మంది టీచర్లు,152 ప్రభుత్వ,ప్రవేటు కళాశాలలో దాదాపు 32వేలు మంది విద్యార్థులు, 1600 మంది అధ్యాపకులతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లు పండుగ వాతావరణం జరగనున్నాయి.

**ముఖ్యమైన కార్యక్రమాలు..**

ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను (హోలిస్టిక్ రిపోర్టు కార్డు) అందిస్తారు. తల్లికి వందనం కాంపిటీషన్స్‌లో బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన విద్యార్థులకు ప్రశంసలు అందజేస్తారు. విద్యార్థులు అమ్మ పేరు మీద మొక్కలు నాటుతారు. విద్యార్థులు తల్లికి పాదాభి వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ మనోభా వాలను వెల్లడిస్తారు.

## అశోక్ నగర్ చాకలి వీధిలోసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**బద్వేల్ మేజర్‌న్యూస్:** అశోక్ నగర్ చాకలి వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా బుధవా రం బద్వేల్ మున్సిపాలిటీలోని పోరుమా మిళ్ల రోడ్డు చాకలి వీధి లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో అనేకమై మీకు రావలసిన అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరిని అడిగి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు హామీ చారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కూటమి ప్రభుత్వంలోని సాధ్య పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెంగల్ రెడ్డి . సీనియర్ న్యాయవాది లాయర్ ప్రసాద్ టీడీపీ నాయకులు వడ్లపూడి నాగభూషణం ఆనంద్, షరీఫ్,సింగసాని బుజ్జి, కొట్టాలపల్లి రామకృష్ణ, నాగేంద్ర, అలాంగీర్ బాషా, మారయ్య, భూపాలం రాఘవ,టీడీపీ నాయకులు లకిడి విజయ్ భాస్కర్, శివయ్య స్వామి, లాయర్ ప్రసాద్,టీడీపీ రాష్ట్ర మహిళా ఝాన్సీ గ,జహంగీర్ బాషా, బిగ్‌బాస్. మస్తాన్ బాబు, బద్వేల్ నీటి సంగం అధ్యక్షులు సురేంద్ర, ఉపాధ్యక్షులు, గనుమంతు రాజేష్, సింగసాని రమణయ్య, నాగభూషణం, గంట వెంకటయ్య, టీడీపీ 35 వా వార్డ్ తుడిమేళ్ల సురేష్, బలిజ సంగం అధ్యక్షులు సింగం శెట్టి రమణ, ప్రశాంత్, కొంకుల రవి, మంచా పెద్దయ్య పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పేరుతో పెన్నా నదిని తోడేస్తున్న అక్రమ దారులు



**పొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఉచిత ఇసుక పథకం ప్రవేశపెట్టింది. అయితే ఈ ఉచిత ఇసుక మాటున కొందరు ఇసుక అక్రమాలకు తెర లేపారు. వారు పెన్నా నదిని అడ్డాగా పెట్టుకొని పెన్నా నదిలో ఇసుకనంత అక్రమంగా తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పొద్దుటూరు ప్రాంతం పారి శ్రామికంగా బాగా గుర్తింపు పొందిన ప్రాంతం ఇక్కడ నిర్మాణ పనులు కూడా పెద్ద మొత్తంలో జరుగుతున్నాయి. దీంతో ఇసుకకు బలే డిమాండ్ ఇక్కడ ఉంది. అయితే ఇసుకను అక్రమంగా కొందరు రాత్రు లు ట్రాక్టర్లు, టిప్పర్లు డాక్టర్లు సాయంతో తోడేస్తున్నారు . మరికొందరు ఏకంగా బయట ప్రాంతాలకు ఇసుకను తరలిస్తూ ఉన్నారు ఉచిత మాటున ఇసుక పెద్ద ఎత్తున మాఫీగా మారి రవాణా ఇతర ప్రాంతాలకు ఇతర రాష్ట్రాలకు చేస్తూ ఉన్నారు.

**పక్క మండలంలో అక్రమ ఇసుకపై దాడులు పొద్దుటూరులో నిల్..**

పొద్దుటూరు సమీప మండలాల్లో అక్రమ ఇసుక రవాణాపై అక్కడి పోలీస్ వ్యవస్థ ఉక్కు పాదం మోపుతున్నారు. ఎక్కడ అక్రమణా ఇసుక వాహనాలు కనిపించిన వాటినే పట్టుకొని సీజ్ చేస్తున్నారు అయితే పొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో మాత్రం చుట్టుపక్కల అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్న ఇక్కడ అధికారులు పట్టించుకునే పాపాన పోలేదు కనీసం ఒక్క వాహనాన్ని కూడా పట్టుకునే దాఖలాలు లేవని తెలుస్తోంది. పొద్దుటూరు సమీపంలోనే పెన్నా నది ఉంది అక్కడ నుంచి సోములవారిపల్లె, పెన్నా నది ఒడ్డున ఉన్న గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోంది.

**క్వారీ అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక..**

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం అమలులోకి తీసుకొచ్చింది .అంటే ఎక్కడ ఇసుక అధికంగా ఉంటుందో ఆ ప్రాంతంలో ప్రభుత్వం క్వారీ నొ ఏర్పాటు చేస్తుంది. ఆ క్వారీలో నుంచి తీసుకొని వెళ్లాలంటే సమీపంలో ఉన్న గ్రామ సచివాలయాల్లో ఇసుక అలాట్మెంట్ కూపన్లు పొంది ఉండాలి. అప్పుడే అక్కడ నుంచి ఇసుకను ఉచితంగా రవాణా చేసుకోవచ్చుని ప్రభుత్వం సూచిస్తుంది. కానీ ఉచిత ఇసుక పథకం మాటున ఇసుక మాఫియా ధరలు పెద్ద ఎత్తున ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

పెన్నా నదిలో అక్రమంగా ఇసుకను తోడేస్తూ ఉండడంతో భూగర్భ జలాలని అడుగంటి పోతున్నాయి. పెన్నా నది సమీపంలో ఉన్న ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల పెన్నా నది పరివాహక గ్రామాల్లో తాగునీటి పథకాలు ఉన్నాయి పెన్నా నదిలో నుంచి ఈ గ్రామాలకు సంబంధించి పెద్దపెద్ద బోర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ నుంచి సమీప గ్రామాలకు తాగునీటి సరఫరా సురక్షిత పథకం అమలులో ఉంది అయితే ఇసుకను పెద్ద ఎత్తున తోడేస్తూ ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని సమీప గ్రామస్తులు వాపోతున్నారు రానున్న భవిష్య రోజులలో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని మేధావులు తెలుపుతున్నారు.

# తడబడుతున్న.. సేనాని!

(మొదటి పేజీ తరువాయి)

రెండవ పార్టీగా అవతరించింది. ప్రభుత్వంలో భాగస్వామ్యమై మంత్రి పదవులు పొందడంతో పాటు జనసేన అధినేత పవన్ డిప్యూటీసీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం సంస్థాగత నిర్మాణం జరగలేదు. 2024 జూలైలో ఆపార్టీ ప్రత్యేక సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించింది. సభ్యత్వ నమోదు పూర్తికాగానే రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీల నియామకం పూర్తి చేస్తామని స్వయంగా అధినేత పవన్ ఒక సందర్భంలో ప్రకటించారు. దీంతో పార్టీ పదవులు దక్కుతాయన్న ఆశతో నియోజక వర్గ, జిల్లా స్థాయి జనసేన నేతలు తమ శక్తికి మించి సభ్యత్వాలు చేయించారు. కానీ నేటి వరకు కమిటీల ఊసే లేదు. సంస్థగతంగా పార్టీ బలోపేతంపై అధినేత పెద్దగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బలమైన క్యాడర్ ఉన్నా వారిని సరైన పంథాలో ఉపయోగించుకోవడం లేదనే వాదనలు బలపడుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా కో–ఆర్డినేటర్లు, నియోజక వర్గ సమన్వయకర్తల పేరుతో ఎన్నికల సమయంలో కొంత మందికి పదవులు కట్టబెట్టారు. వారు అవే పదవుల్లో కొనసాగుతున్నారు. వారికి కూడా పార్టీపరంగా సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ విస్తరణ, పదువుల పంపకం, కమిటీల నియామకం వంటి విషయాలను అధినేత పవన్ మరచినట్లు కనిపిస్తోంది. ఇంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నియామకం జరగలేదు. పార్టీ కేంద్ర కార్యాలయంలో, పవన్ కనుసన్నల్లో పని చేసిన కొంత మందికి మాత్రం అధినేత పదవులు కట్టబెట్టి మమ అనిపిస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో పని చేసిన వారికి గుర్తింపు లభించడం లేదనే అసంతృప్తి ప్రారంభమైంది. మైదుకూరుకు చెందిన కొంత మంది జనసేన నేతలు ఈ విషయాన్ని బాహాటంగానే విమర్శలకు దిగారు. కనీసం పార్టీపరంగా గుర్తించకుండా, కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేపట్టకుండా టీడీపీకి ఊడిగం చేయమని పవన్ చెప్పకనే చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా జనసైనికుల్లో ఇదే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ సంస్థాగతంగా బలపడితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, అలా కాకుండా కేవలం అధినేత పవన్ ఇమేజ్‌మీదనే ఆధారపడితే ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందని ఆపార్టీ కీలక నేతలు చెబుతున్నారు. జిల్లాలోని కడప, మైదుకూరు, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల.. ఇలా అన్ని నియోజక వర్గాల్లో జనసేనకు మంచి క్యాడర్ ఉంది. కాస్తోకూస్తో గుర్తింపు పొందిన నేతలూ ఉన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. పవన్ సామాజిక వర్గం కూడా జిల్లాలో బలంగానే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు అధినేత పవన్ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. సంస్థాగత నిర్మాణంపై ఆయన తడబడుతున్నారు. టీడీపీ సంస్థాగతంగా బలంగా ఉండటంతోనే ఒక ఎన్నికల్లో ఓడినా తిరిగి అంతకు రెట్టింపు ఉత్సాహంతో విజయతీరాలకు చేరుతోందని వారు ఉదాహరిస్తున్నారు. పవన్ ఆ దిశగా అడుగులు వేయాలని వారు కోరుతున్నారు.

**క్యాడర్‌కు కూడా దూరమేనా?..**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం నిత్యం బిజీగానే ఉంటున్నారు. తాను ఒక పార్టీ చీఫ్ అన్న విషయాన్ని ఆయన అప్పుడప్పుడు మర్చిపోతున్నట్లు కనిపిస్తోంది. పార్టీ క్యాడర్‌తో టచ్ మి నాట్ గా వ్యవహరిస్తే జరుగుతున్న విషయాలు ఎలా తెలుస్తాయని ఆపార్టీలోని కొంత మందినేతలు ప్రశ్నిస్తున్నారు. కేవలం మంత్రి నాదెండ్ల మనోహర్, దుర్గేష్ వంటి కొందరు ఇచ్చే ఫీడ్ బ్యాక్ తోనే జనసేనాని ముందుకు వెళితే భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎమ్మెల్యేలతో కూడా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడే తీరిక లేని పవన్ క్షేత్రస్థాయి క్యాడర్ సమస్యలు ఎలా తెలుసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.

# కుందూకు వరద నీరు...

వరద ప్రవాహంతో నిండిపోవడంతో అక్కడి గేట్లను ఎత్తి ఆ నీటిని దిగువకు వదిలారు అక్కడి నుంచి వస్తున్న బ్యాక్ వాటర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్కేప్ ఛానల్ అక్కడినుంచి సంత జుటూరు పికప్ ఆనకట్ట ద్వారా కుందూ నదికి వరద నీరు చేరుతోంది ఇంకా రెండు రోజుల్లో కుందూనదికి ఎక్కువగా వరదనీరు చేరే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు పేర్కొం టున్నారు దీంతో కుందూపరివాక ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు నదిలో సమృద్ధిగా నీటి ప్రవాహం ఉంటేకెసికెనాల్ కు సాగునీటిని విడుదల చేయకమునుపే కుందూ పరవాక ప్రాంతంలో ముందుగా వరినారు మడులు సిద్ధం చేసుకుని నాట్లు వేస్తారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంకెసి కెనాల్ కు సాగునీరు విడుదల చేసేం దుకు ముందుగా ఇరిగేషన్ అడ్వైజర్ బోర్డు(ఐఎబి) సమావేశాన్ని జిల్లా కేంద్రమైన నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తారు కర్నూలు నంద్యాల వైయస్సార్ కడప జిల్లాల కలెక్టర్లు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతి నిధులు ఇరిగేషన్ అధికారులతో కలిసి ఈ సమావేశం జరుగుతుంది అక్క డ ఎంతకాలం సాగునీటిని విడుదల చేసేది ఏ పంటలు వేసుకో వచ్చు అనే విషయాలను చర్చిస్తారు అనంతరం కెసికెనాల్‌కు ఎప్పుడు సాగునీటిని వి డుదల చేసేది తెలుస్తుంది ఆ తర్వాత రాజోలుఆనకట్ట నుండి చాపాడు, ప్రధాన కెసికాలువలకు ఎమ్మెల్యేలు కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు ప్రజాప్రతినిధుల ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో సాగునీరు విడుదల చేస్తారు శ్రీశైలం రిజర్వాయర్ వరద నీటితో నిండుకుండలా మారడంతో కెసి రైతులకు సాగునీటికిమార్గం సుగమం అయింది.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కార్మికుల సమస్యల పరిష్కారానికి జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక పెద్దమ్మ కూడలి నుండి అంబేద్కర్ కూడలి వరకు ఏఐటీఈసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి శ్రీరాములు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మ, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పి.మునయ్య, బి.డబ్ల్యు.ఎఫ్ జిల్లా నాయకులు బి. పీరయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం. సుబ్బరాయుడు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తు ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 చట్టాలుగా రూపకల్పన చేసి కార్మిక హక్కులను కాలరాయడమే కాక ఎనిమిది గంటల పని దినాన్ని తిరిగి కార్పొరేట్ శక్తులకు 10 లేక 12గంటలు పని చేసే విధంగా చెట్టాలను చేసి కార్పొరేట్ శక్తులకు కార్పెట్ పరవడం దురదృష్టకరమని అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద పని చేస్తున్న అసంఘటిత రంగంలోని మహిళ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేసి బెనిఫిట్స్ అందించాలని. జీతంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని. అలాగే వివిధ రకాల వ్యాపుల ద్వారా సమయాన్ని వృధా చేయడం తప్ప అవి అభివృద్ధికి ఆటంకాలు అవుతున్నాయని వెంటనే వాటిని కుదించాలని. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేనిపక్షంలో మరో జాతీయ ఉద్యమానికి కార్మిక వర్గం సన్నద్ధమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు రిజ్వాన గంగాయపల్లి లక్ష్మీదేవి ఈశ్వరమ్మ కాన గూడూరు దాక్షాయని జయశ్రీ గుడిపాడు వరలక్ష్మి రాధా రమాదేవి చాపాడు శ్రీదేవి సుజాత సరస్వతి రాజేశ్వరి మైదుకూరు కృష్ణవేణి నియాజున్ మరియు అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు వీరితోపాటు ఆర్టీసీ ఆటోభవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షతో అధిక లాభాలు

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రైతులు తమకున్న పొలంలో భూసార పరీక్ష చేయించుకొని అందుకు అనుగుణంగా ఎరువులను వాడుకొని మంచి లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి మరియ చెన్నారెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో వరి మినుము మరియు వేరుశనగ పంటలను పరిశీలించినారు. ఈ ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించు కోవాలని భూసార పరీక్షలు చేయించుకుంటే పంటకు అవసరమైన పోషకాలను అందించవచ్చునున్నారు ప్రతి పంటలను సూక్ష్మధాతు లోపాలు అధికంగా ఉన్నాయని వీటి నివారణకు రైతులు తగు చర్యలను చేపట్టాలని తెలియజేశారు. మినుములో సీతాఫలం తెగులు నివారణకు అనగా తెగులు వ్యాపింప చేసే పేనుబంక పురుగు నివారణకు ఎసిఫేట్ 1గ్రా॥ లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.4 గ్రా॥ లేదా ఎసిటామిక్రిడ్ 0.2 గ్రా॥ లేదా ద యోమితాబ్జామ్ 0.2గ్రా॥ లీటరు నీటికి కలిపి పేనుబంక ఉధృతిని బట్టివారం నుండి పది రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారి చేయాలని తెలిపారు. పైరు చుట్టూ నాలుగు వరుసలలో మొక్కజొన్న గాని లేదా జొన్న వితినట్లయితే పల్లాకు తెగులను వ్యాపింపచేయు తెల్ల దోమ ప్రక పొలాల నుండి వ్యాపించకుండా నివారించవచ్చుని తెలిపారు. పొలంలో అక్కడెక్కడ జిగురు పూసిన పసుపు రంగు పల్లాలను ఉంచినట్లయితే తెల్ల దోమ ఉనికిని మరియు ఉధృతిని అంచనా వేసుకోవచ్చు తెల్లదోమ కనిపించిన వెంటనే పురుగుమందులను పిచికారి చేసినట్లయితే పల్లాకు తెగులు వారి నుండి పంటను రక్షించుకోవచ్చు అని తెలిపారు.. జింకు లోపము ఉన్నట్లయితే ఆకులు చిన్నవిగా ఉండి గుబురుగా ఉంటాయి ఆకు ఈనెల మధ్య భాగము పసుపు రంగులో మారవచ్చు ఈ లోపాన్ని సవరించడానికి ఎకరానికి 400 గ్రాముల జింక్ సల్ఫేట్ 200 లీ. కలిపి పిచికారి చేయాలనారు. నల్లరేగడి నేలల్లో అధిక తేమ ఉన్నప్పుడు లేత ఆకులు పసుపు పచ్చగా మారి తర్వాత తెలుపు రంగుకి మారుతాయి ఈ విధంగా ఉన్నట్లయితే ఇనుము దాతులోపంగా గుర్తించవచ్చు దీని నివరణకు మందులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కే బాబు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లతా కుమారి సునీల్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దళితుల సొంత భూములకు రక్షణ కరువైనది

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుర్రప్ప




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** దేశంలో దళితుల భూములకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందని, అగ్ర కులాల వారు సాగులో ఉన్న దళిత భూములనే లక్ష్యంగా చేసుకొని అధికార అండ, డబ్బు పలుకుబడితో దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని, ప్రభుత్వాలు దళితుల భూములకు రక్షణ కల్పించాలని, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప అన్నారు. దళిత దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్టీవో కార్యాలయం నందు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను బుధవారం 24వ రోజు అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో దళితులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి పాలక ప్రభుత్వాలకు ఏ మాత్రం పట్టడం లేదని, ఎక్కడో అక్కడక్కడ, ఎకరా, అర ఎకరా భూములను ప్రభుత్వం నుండి పొందితే! పెద్ద కులాల వారు వాటేను తన్నుకొని పోతున్నారని, ఆ కారణం చేత వారిని ఎదిరించే శక్తి లేక, భూమిని కోల్పోయి అదే భూమిలో వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారని, ప్రభుత్వాలు దళితులకు రక్షణ కల్పించాలని, దళితుల భూములను ఆక్రమిస్తే! వారు ఎంతటి వారైనా వారిపైన కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## తాగునీరు ప్లాంట్ దారులు కేటగిరి మార్చుకోకుంటే జరిమాన తప్పదు

### డిఈఈ శ్రీకాంత్

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలో ఉన్న మండలాలలో మండల పరిధి మరియు గ్రామములలో ఉన్న డ్రింకింగ్ వాటర్ ప్లాంటులు (ఎక్కడైతే త్రాగునీరు అమ్మకం జరుగుతూ ఉందో) అక్కడ ప్రస్తుతము ఉన్న కేటగిరి -3 నుండి కేటగిరి -2 కు వెంటనే మార్చుటానికి ఆదేశములు గతంలో వచ్చి ఉన్నాయని. కానీ ఇలా వాటర్ ప్లాంటు వద్ద నీరు అమ్మకం కొరకు విద్యుత్ సర్వీసు వాడుతున్న వినియోగదారులు ఇప్పటికి తమ సర్వీసును కేటగిరి -3 లో ఉంచుకొనుట అనేది వారికి తీవ్ర నష్టం చేస్తుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీకాంత తెలిపారు. విద్యుత్ విజిలెన్స్ వారు ప్రతి గ్రామములో , మండల స్థాయి పరిధిలో వీటిని తనిఖీ చేస్తూ ఇలా తప్పుడు తరగతిలో బిల్లింగ్ జరుగుతూ ఉన్న వాటిని గమనించి వీటికి గత నెలలుగా అపరాధ రుసుము వేస్తారు. కనుక వాటర్ ప్లాంటు వద్ద నీరు అమ్ముతున్న వారు ఎవరికి వారు వెంటనే స్పందించి మీ మండల అధికారిని కలిసి విద్యుత్ సర్వీసు నంబరు కేటగిరి -2కు మార్పు చేయటానికి లెటర్ ఇవ్వండి.మా దృష్టికి చెప్పకుంటే రాబోవు కాలంలో విధించే అపరాదరుసుముకు మీరే బాధ్యత వహించవలసి ఉంటుందని డిఈఈ శ్రీకాంత్ తెలియజేశారు.

# పోట్లదుర్తి గ్రామంలో పొలం పిలుస్తోంది




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** యర్రగుంట్ల మండలం లో పోట్లదుర్తి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం ని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఏ.వి.నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేసిన రైతులు పంటలకు భీమా చేసుకోవలసిందిగా సూచించారు. ఇందుకు గాను ఒక ఎకరమునకు ప్రత్తి కి -2000, వేరుశనగ కి -560, బత్తాయి కి -2750, అరటి కి -3025 రూపాయలు చెల్లించాలని ఈ పంటలు అన్నీ కూడా వాతావరణ ఆధారిత పంటల భీమా కిందికి వస్తాయి అని తెలిపారు.ఈ పంటలకి ఈ నెల 15 వ తారీఖు వరకు గడువు వుంది అని తెలిపారు. అలాగే వరికి-84, కంది కి-36, జొన్న కి -38 మినుముకు-38, ఉల్లి కి -90 పసుపు కు -180 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఈ పంటలు దిగుబడి ఆధారిత పంటల భీమా పథకం కింద చేర్చారు అని తెలిపారు. ఇందులో పసుపు, కంది, మినుము,పంటలకు ఈ నెల 30 వ తారీఖు లోపల వరి పంటకి ఆగష్టు 15 వ తారీఖు లోపల భీమా ప్రీమియం చెల్లించేందుకు సమయం వుంది అని తెలిపారు. పంటల భీమా చెల్లించేందుకు గాను రైతులు ఆయా గ్రామాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకుల నుంచి సాగు ధ్రువీకరణ పత్రం తీసుకొని దానికి పొలం పాసుబుక్ మరియు బ్యాంకు పాసుబుక్ లను జతపరిచి సమీప కామన్ సర్వీస్ సెంటర్ లలో భీమా ప్రీమియం చెల్లించాల్సిందిగా సూచించారు. అలాగే మినుము మరియు వేరుశనగ పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.భూసార పరీక్ష లను అనుసరించి ఎరువులు వేసుకోవడం వలన పంట పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతులకు లాభాలు వచ్చే అవకాశం వుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో డీపీఎం ప్రవీణ్ గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాల గురించి మరియు ద్రవ బీజామృతం, ఘన జీవామృతం తయారు చేసే విధానాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి గారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పథకానికి సంబందించిన లబ్ధిదారుల జాబితా అన్నీ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో వుంది అని తెలిపారు ఈ జాబితా లో పేరు లేని అర్హులైన రైతులు ఈ నెల 13 వ తారీఖు లోగ ఆయా రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సినదిగా తెలిపారు

## కార్మికుల చట్టాలను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక కార్మికుల చట్టాలను మారుస్తూ కార్మికుల హక్కులను హరిస్తున్నాడని అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చాడని తక్షణమే కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బ్రహ్మంగారి మఠం జడ్పీ బాలుర హై స్కూల్ నుండి తహసిల్దార్ కార్యాలయం కు ర్యాలీ గా వెళ్ళి అనంతరం వీఆర్వో వినతి పత్రం సమర్పించడం జరిగింది. సమ్మెలో మద్దతుగా పాల్గొని ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసే విధానాలు తీసుకువస్తున్నాడన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కుల హరించే విధంగా కొత్త చట్టాలను రూపొందించి నాలుగు లేబర్ కోణం తెచ్చి కార్మికుల హక్కుల హరించే విధంగా నిర్ణయాలు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్టు సమానపనికి సమాన వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఉన్న మోడీ ప్రభుత్వం లో ఇది ఎక్కడ అమలు కాని పరిస్థితి నెలకొంది అన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి పని గంటలు పెంచే విధానాన్ని తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అందులో నేనున్నాను ముందు అంటూ రాష్ట్ర ప్రభుత్వం కూడా అందరికంటే ముందుగా 10 గంటల కార్మికుల పనిగంటలు విధానం పెంచడం దారుణం అన్నారు. ప్రధానంగా చేనేత కార్మికులకు ముడి సరుకులు తరలిపించి ఆపుకోకు ప్రోత్సాహకము లేకుండా




నేతన్నలకు ఆసరా లేకుండా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తెచ్చి మరింత భారమైన విధానాలు తీసుకొని రావడం జరిగింది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న విశాఖపట్నం ఈరోజు కార్పొరేట్ వ్యక్తులకు ప్రైవేటీకరణ చేసే విధానాల ద్వారా వేల మంది కార్మికులు రోడ్డున పాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా స్కీం వర్కర్లు అయినటువంటి అంగన్వాడీ ఆశ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి అందకపోవడంతో చాలా దారుణమైన పరిస్థితిలో ఇబ్బందులు గురవుతున్నారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు హరి, సుబ్బమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, మండల ఉపాధ్యక్షులు అరవింద్, అంగన్వాడీ నాయకులు మంజుల, ప్రభావతి, అన్నపూర్ణ,లత,చంద్రకళ, భార్గవి, సందీప్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో గర్భవతులకు ఉచిత అన్న ప్రసాదం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతుల కోసం ఉచితంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి నిర్వహించారు. గర్భవతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, శక్తిని, పోషక విలువలను అందించే రుచికరమైన భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ “గర్భిణీలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం అభినందనీయం. మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కి ప్రత్యేక కృతజ్ఞతలు.” అని పేర్కొన్నారు. శంకర్ బాలాజీ సేవా దృక్పథం ఇటీవల కాలంలో మరింత విస్తృతమవుతుండటం హర్షణీయం. ఆయన మఠాన్ని కేవలం ధార్మిక కార్యకలాపాలకు పరిమితం చేయకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, నిరంతరం స్పందిస్తూ చక్కటి సామాజిక దృష్టిని కనబరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పూజ శివ యాదవ్, ఇటుకల శ్రీను, గర్భవతులు, మహిళలు, వైద్య సిబ్బంది, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఎమ్మెల్సీ భూమిరెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లోని జెండమను వీధి లో ఘనంగా పీర్ల పండగ మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈపీర్ల పండుగకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెండమను వీధి ముస్లిం సోదర, సోదరీమణులు ఆయనను ఘన స్వాగతం పలికారు.సాంప్రదాయ పద్ధతులలో మసీదులో మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జెండమను వీధిలోనీ ప్రజలందరికీ మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందుగా ఆయనను జెండా మాను వీధి ముస్లిం సోదరులు దుష్యాల్వాతో పూల హారంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే పండగే పీర్ల పండగ అన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి,జ్ఞానేశ్వర్ నాయుడు, బాబు, గంగిరెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే

- రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, - ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు
- కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై అవగాహన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** నవ్యాంధ్ర రూపకర్త, విజనరీ సిఎం చంద్రబాబు తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని కడప పార్లమెంటు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఇమామ్ నగర్ తదితర ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గడిచిన ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, నాగభూషణం, షరీఫ్, ఇలియాస్, యాసిన్, రాహుల్, శివ, ఆంజనేయులు, వెంకటేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద జొన్నవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### టీడీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలు మెచ్చేలా కూటమి పాలన రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామం నందు టిడిపి నాయకులు నల్లదిమ్మురెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లోతెలుగు యువత నాయకులు ఎన్. రాజశేఖరరెడ్డి, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దరంగాపురంలో ఘనంగా మస్తాన్ స్వామి గ్రామోస్తవం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపల్ పరిధిలోని పెద్దరంగాపురం నందు గ్రామస్థులు ఘనంగా మస్తాన్ స్వామి గ్రామోస్తవం నిర్వహించారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకుని గ్రామంలో మంగళ వారం రాత్రి ప్రత్యేక అలంకరణ చేసి మస్తాన్ స్వామిని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వచ్చి చావిడి నందు స్వామి వారు కొలువు తీర్చారు. బుధవారం నుంచి చావిడి వద్దకు గ్రామస్తులు పానకాల తీసుకొని వచ్చి ముజావరుచే చెక్కర చదివింపులు చేశారు. అనంతరం సాయంత్రం మస్తాన్ స్వామిని గ్రామస్థులు అగ్నిగుండం నందు ప్రవేశించి గ్రామోత్సవంగా తరలివెళ్లారు. స్వామి వారిని ఎత్తుకొనేందుకు గ్రామస్థులు పోటీపడ్డారు. డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేసుకుంటూ మస్తాన్ స్వామి గ్రామంలోని ఇంటింటి వద్దకు తరలి వెళ్లారు. ప్రతి ఒక్కరు స్వామి వారికి చెక్కర చవింపులు ఇచ్చి మ్రొక్కులు మొక్కుకున్నారు. ఊరేగింపు సందర్భంగా స్వామి వారిని పూల దండలతో ప్రత్యేకంగా అలకరించారు. పీర్ల పండుగ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ లు భద్రతా చర్యలు చేపట్టారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి స్వామి వారికి మ్రొక్కులు మొక్కుకున్నారు. ఈ పండుగను గ్రామస్థులు కులమత వర్గ బేధాలు లేకుండా అందరూ కలసి కట్టుగా ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటారు.

## ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు

### డాక్టర్ గౌతమి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ వందన అభియాన్ క్యాంపులో డాక్టర్ గౌతమి మాట్లాడుతూ గర్భవతులకు ప్రత్యేకంగా పరీక్షించి వారికి ఆరోగ్య సలహాలు గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి వివరించారు. అలాగే వారికి బరువు, బీపీ, హార్ట్ సౌండ్, వినటం రక్తం యొక్క శాతం ఎంతుంది అని రక్త నమూనాలు పరీక్షలు నిర్వహించారు. అలాగే బుధవారం గర్భిణీ స్త్రీలు 45 మంది వచ్చారని డాక్టర్ తెలిపారు.మీరు మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే మీకు పుట్టబోయే బిడ్డలు కూడా మంచి ఆరోగ్యంగా జన్మిస్తారు. అందువల్ల మీరు ఆరోగ్యంగా ఉండేల జాగ్రత్తలు తీసుకోవాలి అని డాక్టర్ గౌతమి,గర్భవతులకు వివరించారు. ప్రతి నెల పరీక్షలు చేసి పుట్టబోయే బిడ్డ ఎలా ఉంది ఏమి మెడిసిన్ ఇవ్వాలి అని వారికి వివరించామన్నారు. ంఅలాగే ఆశ వర్కర్లకు గాని ఏఎన్ఎంలకు గాని మన లింగాల మండలంలో ఏ ఒక్క గర్భవతి కూడా ప్రైవేట్ హాస్పిటల్కు తీసుకు వెళ్ళకుండా మన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చేలా మీరు చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు,ఎమ్మెల్యే హెచ్ పీ లు, మరియు స్టాప్, ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

### దేనే పల్లెలో పొలం పిలుస్తోంది




**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని దేనేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతుల గ్రామ సభ సమావేశం నిర్వహించి వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. అలాగే పకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని సూచన ఇచ్చినట్లు తెలిపారు అలాగే పచ్చి మిరప పంటను పరిశీలించి రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలను అమర్చే విధానము ను రైతుకు చూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీలేని కూటమి ప్రభుత్వం

### మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీ లేకుండా పనిచేస్తోందని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపు మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 29 వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుంటూ, ఏడాదిగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబిబుల్లా, స్థానిక నాయకులు జింకా రామకృష్ణ, ఉమ్మడిశెట్టి రోషన్ కుమార్, పట్టుపోగుల మధు, అలుగూరు శ్రీను, జింకా గురుస్వామి, తులబంది సురేష్, రవీంద్ర బాబు, ఉమ్మడి శెట్టి సురేష్, ఉమ్మడిశెట్టి సుబ్బయ్య, శంకర్, కడప శంకర్, రమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ



జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా॥ఎన్ తులసిరెడ్డి

### వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా




**వేంపల్లె మేజర్ న్యూస్:** కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ కార్మిక, కర్షకులు సమాజానికి వెన్నెముక లాంటివారని, వీరి శ్రమను దోచుకోవడం అన్యాయమన్నారు. ధర్నా కార్యక్రమంలో ఏఐటియూసి, సిపిఐ నాయకులు బాదుల్లా, వెంకట రాములు, బ్రహ్మం, ఆంజనేయులు, చల్లా బాలాజీ, బుజ్జి, ప్రసాద్, చిన్న, కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, నాగరాజు, బాషా, చిన్నఓబుల్ రెడ్డి, ఆప్ నాయకుడు రహంతుల్లా పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మికులసార్వత్రిక సమ్మెలో భాగంగా అంబేద్కర్ వినతిపత్రం

### కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించండి

### ఏఐటీయూసీబద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాగేష్

**బద్వేల్ మేజర్ న్యూస్..** దేశవ్యాప్తంగా కార్మికుల సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారంబద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటినుండి నియంతృత్వాన్ని నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నదని, కార్మికులు ఎన్నో ఏళ్ల కిందటే స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా కుదించి కార్పొరేట్ల కారా?నాలలో బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని, అలాగే రైతాంగ, వ్యవసాయ రంగాలలో నల్ల చట్టాలను చేస్తూ ఆయా రంగాలను సంక్షోభంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను రూపొందిస్తున్నదని, లక్షల కోట్ల విలువ చేసే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఉద్దేశపూర్వకంగా వాటిని నష్టాల్లోకి నెట్టివేస్తూ, ఆ నష్టాలను సాకుగా చూపి కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని వారు ఘాటుగా విమర్శించారు. ఈ విషయాలను ప్రజలు గమనించకుండా ఉండేందుకు ఏదో ఒక రూపంలో అలజడలు సృష్టిస్తూ ప్రజల దృష్టిని మరల ప్రయత్నం చేస్తున్నదని వారు విమర్శించారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం తాము చేస్తున్న నల్ల చట్టాలను రద్దుచేసి ప్రభుత్వ రంగ సంస్థలకు సరిపడా నిధులు కేటాయించి, కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కొనసాగించి సుప్రీంకోర్టు ఉత్తర్వు మేరకు సమాన పనికి సమాన వేతనం కనీసం 35,000 రూ”ఇవ్వాలని కడప జిల్లాలోని ఉక్కు పరిశ్రమను ప్రారంభించి ప్రత్యక్షంగా పరోక్షంగా కార్మికులకు



ఉపాధి కల్పించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికులకు రోజు 600 రూపాయలు కూలి ఇవ్వాలని సంవత్సరానికి ?250 రోజులు ఉపాధి కల్పించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డులో తీసుకున్న డబ్బును జమ చేయాలని భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే విధంగా ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురయ్యా శ్రీనివాసరాజు నరసయ్య నరసింహులు వెంకటరెడ్డి దేవా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగేంద్ర మహేష్ మదన్ నరసింహ కార్మికులు పుల్లమ్మ స్లీవమ్మ మధు శ్రీనివాసులు శ్రీను తదితర కార్మికులు పాల్గొన్నారు,

## నల్ల చట్టాలను రద్దు చేయాలి : సిఐటియూ




**చెన్నూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ నాయకురాలు పద్మావతి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. బుధవారం దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా తహసీల్దార్ కార్యాలయం బయట నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అన్ని యాప్ లను ఒకే యాప్ చేసి పేస్ యాప్ రద్దు చేయాలని,5 సంవత్సరాలలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఉండేలా జిఓ తీసుకు వచ్చి అంగన్వాడీ టీచర్లకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు ఈశ్వరమ్మ లక్ష్మీదేవి,పద్మ, రాధా,ప్రసన్న కళావతి ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## హక్కులు కాలరాసే కార్మిక చట్టాలు రద్దు చేయాలి

### కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ అధ్వర్యంలో నిరసన

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** కార్మిక హక్కులు కాలరాసే కొత్తగా చేసిన నాలుగు కార్మిక చట్టాలు రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సిఐటియు నేతలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన చేస్తున్నామన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు రోజురోజుకు పని వారం పెరిగిపోతుంది తప్ప వేతనం మాత్రం పెరగలేదన్నారు. స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం పథక కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు వీరికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని ఎనిమిది గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వ్యక్తిగత జీవితం అనేది ఎన్నో ఏళ్లుగా వస్తున్నదని అయితే ఎనిమిది గంటల పని విధానాన్ని 10 నుండి 12 గంటల దాకా చేయటం అంటే కార్మిక హక్కులను కాలరాయటం కార్మికులను బానిసలుగా చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, పేదరికం ఆర్థిక సమానులు రోజురోజుకు



పెరుగు తున్నాయని సంపద కేవలం కొంతమంది చేతుల్లో మాత్రమే ఉందన్నారు. పెట్టుబడులు ఆకర్షిం చడం కోసం పెట్టుబడిదారుల కోకొమ్ముగాసేందుకు వారి లాభాల కోసం కార్మికులను బానిసలుగా చేసేందుకు పని గంటల విధానాన్ని పెంచ డంతోపాటు కార్మిక హక్కులు కాలరాసే నాలుగు కార్మిక చట్టాలు చేశారని ఈ కార్మిక చట్టాలు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అనంతరం తహసిల్దార్ శోభన్ బాబు గారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో రెండుయూనియన్ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి సన్మానం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఎన్.ఎర్రబల్లె సచివాలయంలోని సిబ్బంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా యర్రపల్లె సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ దశరథ రామిరెడ్డి సిబ్బందినీ శాలువ పూలమాలలతో సన్మానించి, సత్కరించి వీడ్కోలు పలికడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీటీసీ దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ గడచిన 5సంవత్సరాముల నుండి యర్రపల్లె పంచాయతి ప్రజలకు దగ్గరవుండి సేవలందించడమే కాకుండా గ్రామ ప్రజలతో ఒకే కుటుంబం లాగ మెలిగిన వారికి ఈ చిరు సన్మానం చాలా తక్కువ అన్నారు. అలాగే ఎక్కడఉన్న సంతోషంగా ఉండాలని దీవించారు.

## ఎల్ఐసి సిబ్బంది సమ్మె సంపూర్ణం, జయప్రదం

### ఎల్ఐసి సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి

**కడప సిటీ మేజర్** న్యూస్ ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఏ రకమైన ప్రయోజనం లేదని అన్నారు. బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. సంస్థలో పని భారం బాగా పెరిగిందని, 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో రాజస్థాన్, మరో నాలుగు రాష్ట్రాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎల్ఐసి లో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని అన్నారు. సమ్మెకు సంఘీభావంగా పర్యాటకశాఖ రిటైర్డ్ డైరెక్టర్ జి గోపాల్ ఎల్ఐసి




పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధీకర్, క్లాస్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, సలాం, ‘లియాఫీ’ నాయకులు వెంకటసుబ్బయ్య, నిత్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, ఏపీజీబీ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ప్రసన్న కుమార్, ఏపీజీబీ ఆఫీసర్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. సమ్మె కార్యక్రమంలో యూనియన్ నేతలు అక్బర్ బాషా, శంకర్రావు, వసుప్రద, వారిజాతమ్మ, రాజు, అయ్యవారురెడ్డి, అమీనా పర్వీన్, రత్నకిషోర్, కుమార్, చిన్నయ్య, సాదక్, గౌస్ పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని ఆర్టీపీపీలో ధర్నా



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్రధాన గేటు వద్ద బుధవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమానికి నిర్వహించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణకు శ్రీ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను చేపట్టామని తెలియజేశారు. విద్యుత్ సమస్యలు సంస్థలు ప్రభుత్వ రంగంలో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటు వ్యక్తులు అప్పగిస్తే తీవ్రమైన పరిణామాలు భవిష్యత్తులో ఏర్పడే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు గమనించి విద్యుత్ సంస్థలు ప్రభుత్వ రంగంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రైవేటీకరణ చేయాలని ఆలోచన చేస్తే విద్యుత్ సంస్థలోనే కాపాడుకోవడానికి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఇటీవల సాధారణ బదిలీల భాగంగా ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో సచివాలయాల్లో పనిచేస్తున్న పలు శాఖల ఉద్యోగులు బదిలీ అయినారు. బదిలీ అయిన ఉద్యోగులందరికీ వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ లక్ష్మీదేవి, కో-ఆప్షన్ సభ్యులు డి సూర్యనారా యణ రెడ్డిలు బదిలీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రగుంట్ల కమిషనర్ శేషఫణి హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం అన్నారు. ఎక్కడ బదిలీ అయినా కూడా తమ బాధ్యతను జవాబుదారితనంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు అందించేలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. అనంతరం కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సచివాలయంలో పని చేస్తున్న ఐదు మంది ఉద్యోగులు బదిలీ అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. చిన్న వయసులోనే ప్రభుత్వ ఉద్యోగాలు పొంది ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో మున్సి పల్ పరిధిలో సచివాలయ ఉద్యోగులు కీలకపాత్ర పోషించారని అన్నారు

# పైప్‌లైన్ డ్యామేజ్

## మరమ్మత్తుల అనంతరం యధావిధిగా మంచినీటి సరఫరా




**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్..**తొట్టి గారి పల్లె దగ్గర బ్రహ్మం సాగర్ నుండి వచ్చే మెయిన్ పైప్ లైన్ ను నేషనల్ హైవే వారు రోడ్డు పనులు నిర్మాణంలోని భాగంగా బుధవారం తెలుగు గంగనించి మున్సిపాలిటీ నిరంధించే పైప్‌లైన్ డ్యామేజ్ చేయడం నీటి సరఫరా అంత రాయం జరిగిందన్నారు. పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయుటకు బ్రహ్మంగారిమఠం నందు గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో మోటర్‌లు ఆఫ్ చేయబడినవి కాబట్టి. వీలైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి చేసి మున్సిపాలిటీ ప్రజలకు మంచినీటి సరఫరా పునరుద్ధరిస్తామని బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ తెలియజేశారు

# కార్మికుల కష్టాలను తీర్చాలి

## మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన




**రాజుపాళెం,మేజర్ న్యూస్:** చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్ కార్మికులకు కనీస వేతనాలతో పాటు రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన రాజుపాళెంలోన పిహెచ్ సి నుండి సెంటర్ వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు ఈ ర్యాలీని ఉద్దేశించి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు ఈ పోరాటం ఆగదన్నారు కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవాళ అన్నారు కనీస వేతనాన్ని నెలకు రూ 26 వేలు ఇవ్వాలన్నారు కాంట్రాక్టు స్కీమ్ కార్మికులను రెగ్యులర్ చేసి వారికి ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. ఇపి ఎఫ్ పెన్షన్ కనీసం రూ 9 వేలు చెల్లించి వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం (సి2ప్లస్50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు విత్తనాలు ఎరువులు విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలన్నారు. పంటల బీమాను ప్రవేశపెట్టి రుణబాధ్యతను రద్దు చేయాలన్నారు కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాట నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖిత పూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ర్యాలీ అనంతరం గ్రామ సెంటర్లో మానవహారం చేశారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల అధ్యక్షులు జైపాల్ కార్య దర్శి సూర్యనారాయణ ఉపాధ్యక్షులు భరత్‌ఖలీల్ అంగన్‌వాడి హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి ఎన్‌ఎఫ్ఐ కార్యదర్శి సురేష్ రత్నమ్మ వసుంధరతోపాటు గ్రామ రెవెన్యూ సహాయకులు అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు

# మెరుగైన వైద్య పరీక్షలు అందించాలి

## అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్



**వల్లూరు మేజర్ న్యూస్** ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎం ఎస్ ఎంఏ) క్రింద గర్భిణీ మహిళలకు అందించాల్సిన వైద్య పరీక్షలు సేవలపై అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్ వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు, బుధవారం మండల పరిధిలోని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కార్యక్రమానికి వచ్చిన గర్భవతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, సంబంధిత రికార్డులను ఆయన పరిశీలిం చారు, ప్రతినెల తొమ్మిదవ తేదీన గర్భిణీ మహిళలకు అందించే వైద్య పరీక్షల తోపాటు బరువు ఎత్తును కొలవడం వంటి పరీక్షలను నిర్వహించాలన్నారు, వారి ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స సురక్షితమైన ప్రసవం జరిగేలా చూడాలన్నారు, కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఫణింద్ర, సిహెచ్ఓ సుధాకర్ బాబు, సూపర్వైజర్లు సుధాకర్, మమత, ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్ స్టాఫ్‌నర్సులు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

## వైకాపా జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడవలేదని నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలం ఇడమడక గ్రామం వద్ద డాబాను, సోమవారం సాయంత్రం అధికార పార్టీ వారు చెప్పిన విధంగా ఆధికారులు, పోలీసులు వీరభద్రుడు అనే వ్యక్తి పేదవాడు నడుపు కుంటున్న డాబాను కూల్చడంతో ఈ డాబాను వైయస్సార్ కాంగ్రెసుపార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘు రామిరెడ్డి పరిశీలించి, వారి కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అండగా ఉంటుందని తెలియ చేశారు. ఇడమడక గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు శ్రీకాంత్ వారి బంధువుల అని దాబాను కక్షకట్టి ఎమ్మెల్యే కుల్పించాడని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధికారం లోకి రాబోతుందని ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందని, అమలు చేస్తున్న అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కూల్చిన డాబా పక్కనే టిడిపి వారి డాబాలు ఉన్నాయని, వాటిని వదిలిపెట్టి వైసిపి సానుభూతిపరుడని డాబాను కూల్చడం పిరికిపంద చర్యని అని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఎన్నోవాటి జోలికి వెళ్లకుండా, 30 సంవత్సరాల నుంచి డాబా నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న వీరభద్రుని డాబా కూల్చి ఆయన పొట్ట కొట్టడం ఊరికే పోదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్యయాదవ్, మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోపిరెడ్డి బాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు చంద్ర ఓబుళ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానాల ఓబుల కొండారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇడమడక శ్రీకాంత్, ఇడమడక నాగరాజు మారెళ్ళ రాజశేఖర్‌రెడ్డి, తుమ్మలచిన్న, ముడుమాల శివశంకర్‌రెడ్డి, శివనాగేంద్ర, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు సన్నపల్లె దస్తగిరి, రాజుపాలెం మహబూబ్‌షరీఫ్, దువ్వూరు, మైదుకూరు మండలాల నాయకులు, కార్యకర్తలు, హాజరయ్యారు

# సోమాపురంలో పొలం పిలుస్తుంది




**చాపాడు మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మొరాయిపల్లి సోమాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి దేవిపద్మలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకములను కార్యక్రమాలను, వరిసాగులో పాటించవలసిన అంశములను, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఇన్సూరెన్సు విధివిధానాల గురించి వివరించారు. సోమాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవకు అర్హులైన వారి జాబితాను ప్రదర్శించడం జరిగింది. ఎవరికైనా అర్హత ఉండి జాబితాలో పేరు లేని వారు తమ రైతు సేవా కేంద్రంలోని సిబ్బందితో గ్రీవెన్స్ సెల్‌కు పంపిస్తే నిబంధనలు మేరకు చేయడం జరుగుతుందని పద్మలత తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మైదుకూరు ఎం.క్రిష్ణమూర్తి, వ్యవసాయ అగ్రికల్చరల్ అసిస్టెంట్ మాధవి, పుష్పలత రైతులు రెడ్డయ్యరెడ్డి, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భవతులు ప్రొటీన్స్,కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వున్న ఆహారం, పండ్లు,తీసుకోవాలని,పుట్టే బిడ్డ బరువు పెరుగుతుందని,పుట్టిన అర్ధ గంట లోనే ముర్రు పాలు తాపించాలని, కిల్కరి కాల్స్ వినియోగించుకోవాలని,రక్త హీనత రాకుండా ఆకుకూరలు, డేట్ ఫ్రూట్స్ తీసుకోవాలని ,ప్రమాదకర గర్భాతులను గుర్తించి చికిత్స ఇస్తున్నామని తెలియ జేశారు.ఈ కార్యక్రమం కు డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ మునిరెడ్డి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ,హెల్త్ సూపర్ వైజాగ్ లు శుభద్రమ్మ,రవి,ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్య కర్తలు అటెండ్ అయినారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం - రైతులకు ఇన్సూరెన్స్‌పై అవగాహన

## లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని రామన్నుతలపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఏ ఓ, రమేష్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ కాలానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొందేందుకు రైతులు ప్రీమియం చెల్లించుకోవాలని రైతులను కోరారు. రైతులు మూడు రకాలుగా ఈ బీమా ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. బ్యాంకుల్లో రైతులు రుణం రెన్యువల్ ద్వారా చేసుకోవచ్చునన్నారు, కామన్ సర్వీసు సెంటర్ ద్వారా గాని లేదా రైతులు స్వయంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పోర్టల్లో నమోదు చేసుకోవచ్చునన్నారు. రైతులు ప్రీమియం చెల్లించేందుకు వెళ్లేటప్పుడు 1బీ, ఆధార్ కార్డు, బ్యాంకుఖాతా జీరాక్స్, మొబైల్ నెంబరు, కౌలు రైతు అయితే సీసీఆర్సీ కార్డు మరియు పంట ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు.

పంటల వారీగా రైతులు చెలించవల్సిన బీమా ప్రీమియం వివరాలు

**1) వాతావరణ ఆధారిత భీమా :**

పత్తి పంట ఎకరాకు రూ. 2000, వేరుశెనగ రూ.560, బత్తాయి రూ.2750, అరటి రూ.3025

2) దిగుబడి ఆధారిత బీమా

వరి రూ.84, జొన్న రూ.38, కంది రూ.36, మినుముకి రూ.38, పసుపు రూ.180, ఉల్లి కి రూ.90 ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వాతావరణ ఆధారిత భీమా పంటలకు అన్ని పంటలకు ప్రీమియం జూలై 15 వ తేదీలోపు, దిగుబడి ఆధారిత భీమా పంటలకు ప్రీమియం జూలై 31 వ తేదీలోపు, వరికి మాత్రం ఆగష్టు 15 లోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్



భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు చామఈశ్వర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో 1 ఎకరాకి 30 రకాల విత్తనాలతో 30 కేజీ ల తో 4.00 ఎకరాలలో పీఎండ్స్ (నవధాన్యాలు)వేయడం జరిగింది. పీఎండ్స్ వేసిన 48రోజుల తర్వాత పంట కోత ప్రయోగం సిసిఈ, చేసి పొలం లో ప్రకృతి వ్యవసాయ బయోమాస్ కోసం చేయడం జరిగింది. పీఎండ్స్‌లో 5లి 5కొలతలలో సిసి ఈ, చేయడం 47.500 కేజీల దిగుబడి వచ్చింది. దీనిబట్టి 1.00 ఎకరాలో పీఎండ్స్ వేయడం వల్ల 7695 కేజీల బయో మాస్ వచ్చింది అని అంచనా వేయడం జరిగింది. ఈ పీఎండ్స్ వేయడం వల్ల ప్రకృతి వ్యవసాయంలో ప్రధాన పంట అరటి వేసి మంచి దిగుబడి వస్తుంది. అరటి లో బీజామృతంతో నారు శుద్ధి చేసి అన్ని రాజీలేని అంశాలు చేసి అరటి నాటడం జరుగుతుంది.ఇక్కడ రైతు కూడా వారి అనుభవంతో పీఎండ్స్ వేయడం వల్ల భూమి లో సారావంతం చేసి ప్రధాన పంటలో దిగుబడి బాగా వచ్చింది అని చెప్పారు. ఏ. నరసింహారెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది మౌనిక, యూనిట్ ఇంచార్జ్ జయనాయక్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గొంటువారి పల్లెలో ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమం



**బద్వేల్ మేజర్ న్యూస్** కాశీనాయన మండలం గొంటువారిపల్లె గ్రామంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆదేశాలు మేరకు కొండా రామసుబ్బారెడ్డి బుధవారం సుపరిపాలనపై తొలి అడుగు ఇంటింటికి వెళ్లి. హొటల్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన.కొండా రామసుబ్బారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీసిన ఆయన గ్రామంలో పెన్షన్, తల్లికి వందనం ఉచిత గ్యాస్ పథకాలు సకాలంలో అందుతున్నా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఋఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వేముల కోటబాదుల్ల కల్లూరి పెద్ద పీరయ్య గణితం రమేష్ కార్యకర్తలు, వార్డు నెంబర్లు, పాల్గొన్నారు

# రైతులు ఖరీఫ్ సీజన్లో పంటల బీమా చేసుకోండి

## వ్యవసాయ శాఖ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఊద్యానశాఖ అధికారి రామకృష్ణ

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రైతులు ఖరీఫ్ సీజన్లో వేసే పంటలకు బీమా మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్నాథ్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ లు పేర్కొన్నారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ 2025 కాలానికి పంటల బీమా చేసుకునే అవకాశం ఉన్నది. కావున రైతులు ఖరీఫ్ లో సాగు చేస్తున్న పసుపు, ఉల్లి,వరి,మినుములు,జొన్న, కంది,తదితర పంటలకు భీమా చేసుకోవచ్చు పంటల వారీగా ప్రీమియం కట్టవలసిన వివరాలు పసుపు -180. కంది-36, మినుము -38, జొన్న-38, ఉల్లి-90, వరి -84 ఎకరాకు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో పంట దృవీకరణ పత్రం పొంది మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చ అని తెలిపారు. ఉద్యాన అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సకాలిస్తుందని కావున రైతులందరూ ఆయిల్



ఫామ్ సాగు చేసుకోవడానికి ముందుకు రావాలని అలాగే ఉల్లి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి క్లుప్తంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు నరసింహులు సేంద్రియ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# రైతులు పంటల బీమాకు 31లోపు చెల్లించాలి

## ఏడిఏ నరసింహారెడ్డి

**కమలాపురం మేజర్ న్యూస్** ఖరీఫ్ సీజన్ లో పంటల బీమాకు ఈనెల 31 వ రకు బీమా సొమ్ము చెల్లించవచ్చని ఏ డి ఏ నరసింహారెడ్డి తెలి పారు. బుధవారం స్థానిక ఏడీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వాతావరణ ఆధారిత బీమాలో పత్తికి రూ.2 వేలు, వేరుశనగకు రూ.560, బత్తాయికి రూ.2,750, అరటికి రూ.3,025 ఎకరాకు పై మొత్తం జూలై 15 వరకు గడువు ఉందన్నారు. వరికి రూ.84, కందికి రూ.36, జొన్నకు రూ.38, మినుముకు రూ.38, పసుపుకు రూ.180, ఉల్లికి రూ.90 చొప్పున జూలై 31 వరకు చెల్లించవచ్చన్నారు. వరికి మాత్రం ఆగస్టు 15 వరకు చెల్లించేందుకు అవకాశం ఉందని రైతులు ఈ మూడు రకాలుగా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ అవకాశం ఈ పంట నమోదు చేసుకున్న రైతులందరికీ ఉంటుంది అన్నారు ఇప్పటికైనా ఈ పంట నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ పంట నమోదు చేసుకున్న



రైతులు స్థానిక రైతు సేవ కేంద్రాన్ని వెళితే అక్కడున్న వ్యవసాయ సిబ్బంది రైతులకు వేసిన పంటకు దరఖాస్తు పత్రం ఇస్తారని దాని ఆధారంగా రైతులు మీసేవ కేంద్రాలలో పంటల బీమా సొమ్మును చెల్లించవచ్చు నన్నారు రైతులకు ఏదైనా సందేహాలు ఉంటే వెంటనే రైతు సేవ కేంద్రానికి వెళ్లి వివరాలు తెలుసుకోవాలన్నారు.

# తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో విద్యార్థులకు పుస్తక సామాగ్రి వితరణ

## బద్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయమ్అలీ

### ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి

**బద్వేల్ మేజర్ న్యూస్** ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి నప్పుడే ఉన్నత శిఖరాలు అవరోదిస్తారుబద్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయమ్ అలీ తెలిపారు బద్వేల్ పట్టణంలోని సురేంద్ర నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో బుధవారం ఎఫ్ఆర్ఓ కే,యం, నయమ్ అలీ, డిఆర్ఓ శేషయ్య, ఎఫ్ఎస్ఓ ఖాజావలి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోపా సెక్రెటరీ నాగేశ్వరరావు, తుమ్మలపెంట సురేష్ బాబు



చేతుల మీదుగా పలువురికి విద్యా సామాగ్రి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కే,యం నయమ్ అలీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు, అప్పుడే పాఠశాలకు, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారన్నారు, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా పాటుపడాలన్నారు, మొక్కలు నాటడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు, సురేంద్ర నగర్ పాఠశాలకు అవసరమైన మొక్కలను తమ సిబ్బంది ద్వారా అంద జేస్తామన్నారు, నాటిన మొక్కలను వాటి పరిరక్షణ ఉపాధ్యా యులు బాధ్యతగా తిసుకోవాలని సూచించారు, తిరుమల ట్రస్ట్ బెంగ ళూరు వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యా ర్థులను దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా విద్యాసామాగ్రి అంద జేయడం చాలా సంతోషకరమన్నారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్ఆర్ఓ, డిఆర్ఓ శేషయ్యకు పాఠశాలపీ, యస్‌హెచ్ఎం సుబ్బ రాజ, హైమావతి, రూత్ హెప్సిబా, నందకిషోర్‌రెడ్డి పలువురు శాలువావారిని సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది షాజహాన్, మున్న, పలువురు పాల్గొన్నారు

# వైసిపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది

## బీభత్సం సృష్టిస్తే పోలీసులు లాఠిచార్జి చేయరా?

## టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్ న్యూస్:** ఒక్క ఛాన్స్ అని అధికారం లోకి వచ్చి, వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీని వాసు రెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనతో విసిగి, వేసారిన ప్రజలు 175 స్థానాలకు, 11 స్థానాలు ఇచ్చి ఇంటికి పంపిన ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదని, జగన్ బుద్ధులను, ఆ పార్టీ నాయకులు పునికి పుచ్చుకున్నారని చెప్పా రు. బంగారుపాలెం మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి బీభత్సం సృష్టిస్తే, పోలీసులు లాఠీచార్జ్ చేయరా అని ఆయన ప్రశ్నించారు. అధిక మద్యం సేవించి ఏమి చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి అన్నారు. జగన్



కార్యకర్తలను బలి తీసుకుం టున్నారని అన్నారు. ఉనికి కోసమే జగన్ పరామర్శ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి జరుగుతుంటే, అశాంతి ని సృష్టించి ఎలాగైనా అధికారంలోకి రావాలన్నదే జగన్ ఆలోచన అన్నారు. ప్రజలు జగన్ ఆలోచన తీరు ను ప్రజలు గ్రహించారన్నది జగన్ తెలుసుకోవాలన్నారు. దండుపాళ్యంలా వెళ్లి బంగారుపాలెం మామిడి రైతులను పరామర్శించారని ఆయన మండిపడ్డారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల లోనే మహిళలు కూటమి ప్రభుత్వం పాలనపై సంతృప్తి వ్యక్తపరుస్తున్నారని అన్నారు. 2029లో అధికారంలోకి వస్తామని, పగటి కలలు కంటున్నారని, అధికారం ఇవ్వడం కల గానే మిగులుతుందని, వైసిపి నేతల ఆశలపై ఆయన నీళ్లు చల్లారు. జగన్ ప్రభుత్వంలోనే కడపలో ఆర్కిటెక్ ఏర్పాటు చేయడం జరిగిందని, రికగ్నైజేషన్ తీసుకోకుండా విద్యార్థుల భవిష్యత్తుపై ఎందుకు నిర్లక్ష్యం చేశారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు విద్యార్థులతో కలిసి ఆ పార్టీ నాయకులు ముసలి కన్నీరు కారుస్తున్నారని, వారి తీరును ఎత్తి చూపారు. విద్యార్థులను కలిసి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.



# తల్లిదండ్రులతో ముచ్చట కార్యక్రమానికి ఎమ్మెల్సీకి ఆహ్వానం

**పులివెందుల మేజర్ న్యూస్** బడి వైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట, మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ సహకారం ఎంతో అవసరం, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం గురువారం జరుగనున్న సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాలలో గురువారం జరగబోయే తల్లి దండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని ఆయనకు ఆహ్వాన పత్రికలు అందజేసి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు తప్పకుండా హాజరవు తారని వారికి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ



**బద్వేల్ మేజర్ న్యూస్..** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కదం తొక్కిన కార్మికులు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎన్జీవో కాలనీ నుండి ప్రదర్శనగా రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి మహా ధర్నా చేపట్టి అనంతరం ఆర్డిఓ కార్యాలయ ఏఓకి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్, సిఐటియు జిల్లా కార్య దర్శులు కె.శ్రీనివాసులు, కె.నాగేంద్రబాబు సంయుక్తంగా మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, పనిగంటలను పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని, 9 సంవత్సరాలుగా సమావేశం కానీ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను వెంటనే సమావేశ పరచాలని, సమానపనికి సమాన వేతనం కల్పించాలని, కాంట్రాక్ట్- అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు శాశ్వత సమగ్ర చట్టం రూపొందించాలని, గ్రామీణ ఉపాధిహామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలని, గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలని సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశవ్యాప్త సమ్మెతో నైనా కనువిప్పు కలిగి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాబోవు కాలంలో దీర్ఘకాలిక సమ్మె పోరాటాలు నిర్వహించవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పులిశాంప్రవీణ్ ఇరుపోతు ఓబులేసు, మున్సిపల్ యూనియన్ నాయకులు శివకుమార్, హరి, శ్రీనివాసులు, అంగన్వాడి యూనియన్ నాయకులు సుభాషిణి, సత్యవతి, జయప్రద, కళావతి, శోభ, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు కొండయ్య, హమాలీ యూనియన్ నాయకులు ఓబయ్య, జయరాములు, బిల్డింగు యూనియన్ నాయకులు రాయప్ప, డివైఎఫ్ఐ నాయకులు చిన్ని,షరీఫ్, ఆదిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు వెంకటేష్, నాయకులు జయరాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, వికలాంగుల సంఘం నాయకులు మూరా ప్రసాద్, వెంకటపతి, ఐద్వా మహిళా సంఘం నాయకురాళ్లు మోక్షమ్మ, ఖైరూన్‌బీ, అనంతమ్మ, బాలమ్మ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి సన్నిధిలో విశేష లక్ష కుంకుమార్చన పూజ

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు



**బద్వేల్ మేజర్ న్యూస్..** మూలా నక్షత్రం సందర్భంగా బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలిసియున్నదుర్గాదేవి సన్నిధిలో బుధవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో విశేష లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించినట్లు దుర్గాదేవిఆలయ పురోహితుడు ప్రదీప్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ దరిశ సుబ్బరాజా, పబ్బతి చంద్రశేఖర్, అశోక్ కుమార్ రెడ్డి, వడ్లపూడి నాగభూషణం, రవి శంకర్ రెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వ ర్యంలోలక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమా నికి వచ్చు మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు. ఆలయ అర్చకుడు ప్రదీప్ లక్ష కుంకుమార్చన విశిష్టత గురించి మాట్లాడుతూ అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా పూజా కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేశామన్నారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన పరమ పవిత్రమైన రోజు మూలా నక్షత్రం కావడంతో బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలిసియున్న శ్రీ దుర్గాదేవి ఆలయంలో బుధవారం సూర్యోదయ పూర్వంనుంచి ఆలయ పురోహితుడు ప్రదీప్ ఆధ్వర్యంలో దేవత మూర్తికి నవనదీ గంగాజలాలతోనుంచి ప్రత్యేకంగా తెప్పించిన జలముతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి అభిషేక కార్యక్రమాలు చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ప్రత్యేకముగా తెప్పించిన పూలతో అమ్మ



వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు అమ్మవారీ దర్శన భాగ్యం కలిగించారు. దర్శిం చుకున్న భక్తులకి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం లక్ష కుంకుమార్చన పూజ కార్యక్రమానికి ఆలయ ఏర్పాటు చేసిన ప్రదేశంలో పూజ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలానక్షత్రం రోజు మహిళలు భక్తిశ్రద్ధలతోలక్ష కుంకు మార్చన పూజ చేయడం వల్ల తమ కుటుం బములోని ఏవైనా దోషాలు ఉన్న ఎడల అవి వెంటనే తొలగిపోవడంతో పాటు మనము చేసే పూజా కార్యక్రమం వల్ల దేశంలో సకాలంలో వర్షాలు కురిసిపాడిపంటలు అభివృద్ధి చెంది రైతులు సస్యశ్యామలంగా ఉంటారన్నారు. ఆలయ అర్చకుడు ప్రదీప్ దుర్గాదేవికి వేద మంత్రాలతో మహిళలచే లక్ష కుంకుమార్చన పూజలను నిర్వహించారు.

# మీడియాపై దాడి హేయమైన చర్య

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్

**కడప రూరల్ మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాలెం లో రైతుల పరామర్శ యాత్రలో మీడియా కవరేజ్ కు వెళ్లిన పత్రిక ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై దాడి హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. హరి టవర్స్‌లో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై వైసీపీ నాయకులకు విలువ లేదని, యధా రాజా, తదా ప్రజా అన్నట్లు క్రిమినల్ మైండ్ ఉన్న జగన్, ఆయనలాగే కార్యకర్తలు రాష్ట్రంలో అలజడి సృష్టించి,



శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నాలు చేస్తున్నారని అని ఆయన చెప్పారు. అటువంటి వారిని గుర్తించి, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులను వైసీపీ సైకోలు హెచ్చరించడం దేనికి సంకేతమని, పరదాల చాటున తిరిగిన జగన్, పదవి పోగానే ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. ఇటువంటి మనస్తత్వం ఉంది కాబట్టే ప్రజలు చీ కొట్టి, 11 స్థానాలకే పరిమితం చేసిన బుద్ధి రాలేదని ఆగ్రహం వ్యక్తపరిచారు. గత ప్రభుత్వంలో పోలీసులు తమపై కఠినంగా వ్యవహరించారని, ఇప్పుడు అలాగే వ్యవహరించాలని కోరారు.

# విద్యుత్ భవన్ వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మహా ధర్నా

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ రోజు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మహా ధర్నా విద్యుత్ భవాని వద్ద నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 40 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా కేంద్ర ప్రభుత్వం మార్చుతో దని, దీని వలన మనం సాధించుకున్న కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను పోగొట్టు కోవలసి వస్తుందని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ సంస్థలను ప్రైవేటు వారికి అప్పజెప్పేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా చర్యలు తీసుకుంటున్నాయని వాటిని వ్యతిరేకించాలని కోరుతున్నారు. డిస్కమ్ అధ్యక్షులు ఎన్. శివ శంకర్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు కరువు భత్యం చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు విద్యుత్ ఉద్యోగులకు అపరిమిత వైద్య సదుపాయం కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరారు. సిఐటియూ జిల్లా అధ్యక్షులు కామునూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఈ రోజు 25వేల కోట్ల మంది కార్మికులు, శ్రామికులు రైతులు, ఆందోళనలో పాల్గొంటున్నారని, వారి ఆందోళనకు మద్దతుగా విద్యుత్ ఉద్యోగులు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, బి ఎన్, నాగసుబ్బయ్య, ఈ. శ్రీహరి, మాట్లాడుతూ, ఒకే విధమైన సర్వీస్ రూల్స్ ఉండాలని వేతనాలు చెల్లించాలని కోరారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నాయబ్ రసూల్, కే కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాలు పునరుద్ధరించాలని, హయ్యర్ పెన్షన్ లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిస్కం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు మన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. వెంకటరమణ, జిల్లా నాయకులు కె.వి సురేంద్రబాబు, నాగమల్లయ్య, బండి రామ్మోహన్, అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# నేడు జరిగే గురు పూజ మహోత్సవాలకు తరలిరండి

### భక్తులకు, శిష్యులకు వెంకటాద్రి స్వామి పిలుపు




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం లో సజీవ సమాధి నిష్ఠ వహించిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర పాముల వారి మఠం లో గురువారం జరిగే గురుపూజ మహోత్సవాలకు స్వామి వారిభక్తులు ,మా తండ్రి గారైన దివంగత మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి శిష్య బృందం తరలి రావాలని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 8వ తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరిగే గురుపూజ మహోత్సవాలు ఘనంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. గురుపూజోత్సవాలకు భక్తులు శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ గురుపూజోత్సవాలు దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,ఆలయ మేనేజర్ ఈశ్వర చారి ల ఆధ్వర్యంలో జరగనున్నట్లు వెంకటాద్రి స్వామి తెలిపారు. కావున స్వామి వారి భక్తులు, నాన్న గారి శిష్య బృందం పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ గురుపూజోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తాం

### ఐక్య కార్మిక రైతు వ్యవసాయ సంఘాలు హెచ్చరిక

కడప సిటీ, మేజర్‌న్యూస్ : దేశ వ్యాప్త కార్మిక సంఘాల పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె కడప జిల్లా కేంద్రంలో బుధవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక సిఎస్ఐ చర్చి దగ్గర నుండి పెద్ద ఎత్తున ర్యాలీ ప్రారంభమై కోటిరెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్ రోడ్స్, గోకుల్ సర్కిల్, ఒకటవ గాంధీ సర్కిల్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మీదుగా సెవెన్ రోడ్స్ వద్ద సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బండి రామలింగారెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు సుబ్బరాయుడు, టియుసిసి జిల్లా నాయకులు జయవర్ధన్, ఏఐసిసిటియు జిల్లా నాయకులు ఓబయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రాము, టియుసి జిల్లా నాయకులు రమణయ్య, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మిరాజా, మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల పని గంటలను సైతం పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 73 షెడ్యూల్లోని కార్మికులు మునిసిపల్ అంగన్వాడి ఆశా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకొనే అవకాశం కోల్పోతారని,ఇది ఒక రకంగా దేశంలో నిర్బంధ నిరంకుశ విధానాలను అవలంభించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో హమాలి వీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెపుతూ ఆదాని అంబానీ వర్గాల వారికి పన్నులు తగ్గిస్తూ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కడప నగర కార్యదర్శి ఎస్. వెంకటశివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులురెడ్డి, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు సుబ్బరాయుడు, ఏఐటీయూసీ నాయకులు లింగన్న, బ్రహ్మానందరెడ్డి, నాగిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సురేష్, వేణుగోపాల్, భాగ్యలక్ష్మి, నాగేంద్ర, సునీల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ జిల్లా నాయకురాలు శాంతమ్మ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శులు భాస్కర్, దస్తగిరి రెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి సుబ్బమ్మ మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, జిల్లా కోశాధికారి ఎస్. గోపి, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ నాయకుల తారక రామారావు, నరసింహ, వెంకటాద్రి, సాయి, వెంకటేష్, వెంకీ, వినయ్, వెంకటేష్, పోతు, శివయ్య , ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ నాయకులు సుంకర. రవి, కిరణ్ శ్రీరామ్, మెడికల్ యూనియన్ నాయకులు ఎల్.భాస్కర్, ఏసన్న, బాలాజీ రావు సుబ్బారావు పవన్, దస్తగిరి, ఐఎంఎల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకట సుబ్బారెడ్డి డిపో కార్యదర్శి సుబ్బరాయుడు అధ్యక్షుడు రాఘురామయ్య, గోపి, నరిసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల హక్కులు కాలరాస్తే మోడీ రాజకీయ కోటలకు బీటలు తథ్యం

### కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాల సార్వత్రిక సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్



కమలాపురం, మేజర్‌న్యూస్ : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి లేబర్ కోట్లుగా కుదించి కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కమలాపురం ఐసిడిఎస్ ఆఫీస్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం తాసిల్దార్ శివరాం రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి రాణి పి చంద్రశేఖర్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిని జిల్లా అధ్యక్షులు మరియమ్మలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటీష్‌కాలం నాటి చట్టాలు సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నరాని విమర్శించారు. భారతీయ న్యాయ సంహిత చట్టం సెక్షన్ 111 కింద ఉత్తర ప్రదేశ్‌లోని ఫరీదాబాద్ గ్లాస్ బ్యాంగిల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ఇచ్చినందుకు ఇరవై నాలుగు రోజులు బెయిల్ లేకుండా సెంటర్ జైల్లో ఉన్నారు. అలాగే ఎస్మా కేవలం అత్యవసర సర్వీసులకు మాత్రమే ప్రయోగించే వారు, ఇప్పుడు అంగన్ వాడీ కార్యకర్తల పై కూడా ప్రయోగిస్తున్నారని, రవాణా శాఖ నవరణ చట్టం లో వాహనం ప్రమాదానికి గురైతే డ్రైవర్లకు పది సంవత్సరాల జైలు శిక్ష, లైసెన్స్ రద్దు లాంటి తీవ్రమైన చర్యలకు గురిచేసే విధానాల రూప కల్పన చేశారు. వీటిని తక్షణమే ఉపసంహరించాలని లేకపోతే కార్మికుల ఆగ్రహం చవి చూడాల్సి వస్తుందని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్మికుల సమ్మె హక్కును హరిస్తు 10 గంటలు పనికి పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి సెక్యూరిటీ, స్కీం కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలు తీసుకొచ్చి భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి.నాగేశ్వరరావు మండల కార్యదర్శి పళ్ళ వరప్రసాద్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు అరుణ, యశోద, శివమ్మ, నాగలక్ష్మి ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు అమ్ములు రాణి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ చోరీలపై అప్రమత్తం కావాలి : రూరల్ సీఐ బాలమద్దిలేటి

రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న చోరీల పైనప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మదిలేటి ప్రజలకు సూచించారు బుధవారం సాయంత్రం వెలవలిగ్రామం సెంటర్లో ఆ గ్రామ ప్రజలకు జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశానుసారం వీటిపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు ఇటీవల గుర్తుతెలియని దొంగలు ఇంట్లో బయట విలువైన ఆభరణాలు నగదును దోచుకెళ్ళేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అందుకు ప్రజల అప్రమత్తత అవసరం అన్నారు ప్రజలు ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు ఉంచుకోకూడదని ఏదైనా అవసరం ఏర్పడి నగదు ఉంచుకున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు మహిళలు విలువైన బంగారు ఆభరణాలు ధరించి బయటికి వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ప్రస్తుతం సైబర్ నేరాలు వల్ల అందరికీ చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు ఫోన్లోని వాట్సాప్ లో వచ్చేలింకులు ఓటీపీలపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గంజాయి మట్కా జూదం పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు పాఠశాల ఆవరణల దగ్గర గంజాయి గుట్కా లాంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామన్నారు ప్రజల సహకారం అందించినప్పుడు గంజాయి మట్కా జూదలను అరికట్టేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం గురించి రైతులకు అవగాహన

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం (పి ఎం ఎఫ్ బి వై) గురించి బుధవారం రైతులకు అవగాహన మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి కల్పించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా రైతులకు ధీమా అని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి(నోటిఫైడ్) పొందిన పంటలకు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులను ఆయన కోరారు. ఈ సీజన్ లో రైతులే ప్రీమియం అమౌంట్ ను మీ సేవ కేంద్రం లో కాని, గ్రామ సచివాలయం లో కానీ కట్టాలన్నారు. పంటల బీమా ను రెండు కేటగిరీలుగా విభజించారు అని తెలిపారు. 1. దిగుబడి ఆధారిత బీమా పథకం (పి ఎం ఎఫ్ బి వై) 2. వాతావరణ ఆధారిత బీమా పథకము (ఆర్ డబ్ల్యూ బి సి ఐ ఎస్) దిగుబడి ఆధారిత బీమా పథకం కింద కేటాయించిన పంటలు వరి,జొన్న, కంది, మినుము, పసుపు, ఉల్లి పంటలకు జులై 31 తేదీ లోపల పంటల బీమా ప్రీమియం డబ్బులు చెల్లించాలన్నారు. వరికి ఎకరానికి రూ 84, జొన్నకు రూ38, కందికి రూ36, మినుముకు రూ 38, ఉల్లికి రూ90, పసుపు కు రూ 180 ప్రీమియం అమౌంటును రైతులు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వాతావరణ ఆధారిత భీమా పథకం కింద కేటాయించిన పంటలు వేరుశనగ, పత్తి, అరటి, టమోటా, చీని,నిమ్మ పంటలకు కూడా జూలై 31 వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వేరుశనగకు ఎకరానికి 560 రూ, ప్రత్తికి ఎకరానికి 2000 రూ, అరటి కి ఎకరానికి 3025 రూ, చీని,నిమ్మకు ఎకరానికి 2750 రూ లను రైతులు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుమీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంటును సంబంధిత బ్యాంకులే ఇన్సూరెన్స్ కంపెనీకి జమ చేస్తారని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందని రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బందిని



సంప్రదించి వారిచే పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి పంటల బీమా ప్రీమియం అమౌంట్ చెల్లించాలన్నారు. రైతులు సాగు చేసిన పంటలకే పంటల బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కూడా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు తో లింకు చేయబడినది. పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కాకపోతే ఫసల్ బీమా పథకం వర్తించదు అని రైతులు గమనించాలన్నారు . అనంతరం కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు . అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో అక్కడ పంటలకు సత్తవ కోసం ఘనజీవామృతం తయారీ డెమో చేయించారు. 100 కేజీల పేడ లో రెండు కిలోల నల్ల బెల్లం, రెండు కిలోల పప్పు దినుసులు పిండి, గుప్పెడు పుట్ట మట్టి లేదా గట్టు మట్టి తగినంత మూత్రం కలిపి నీడను వారం రోజులు ఆరబెట్టాలన్నారు. ఇది 6 నెలలు నిలువ ఉంటాది అని తెలిపారు. ఏ పంటకైనా పంట పెట్టే ముందు పెట్టిన తర్వాత మొక్కలు భూమి సారవంతం పెరిగి మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

**యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**భవిష్యత్తును కృంగదీసే మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం**

**ఫాతిమా వైద్య కళాశాలలో యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమంలో వక్తల పిలుపు**

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్చిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగరంలోని ఫాతిమా వైద్య కళాశాలలో బుధవారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడప తాలూకా ఎస్.ఐ తులసి నాగ ప్రసాద్, మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అవుతున్నాయి అన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, ఆయన పేర్కొన్నారు సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఫాతిమా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైల రేఖ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, ఎవరూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో ఉన్నారని, మనమందరం సమష్టిగా మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా ముందుకెళ్లాలన్నారు. కళాశాల సమీప ప్రాంతాలలో కానీ



చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. పోలీసు యంత్రాంగం గంజాయి ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, అన్నారు. గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సమాజాన్ని కాపాడాల్సిన యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సారధ్యంలో పార్టీ విజయపథంలో నడవాలి

**బిజేపీ కడప జిల్లా సెక్రెటరీ అరకట వేముల హరి నారాయణ**



**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్:** బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సారధ్యంలో పార్టీ విజయపథంలో నడవాలని బిజేపీ కడప జిల్లా సెక్రెటరీ అరకట వేముల హరి నారాయణ ఆకాంక్షించారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేయబడుతున్న మాధవ్‌ని విజయవాడ భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు కలిశారు. ప్రొద్దుటూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఫోటోలు ఆయనకు ఇచ్చి అమ్మవారి ఆశీస్సులతో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో వేగవంతంగా అభివృద్ధి చెందాలని మాధవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ గొప్పగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జిల్లా సెక్రెటరీ అరకటవేముల హరినారాయణ తెలిపారు. మాధవ్ గతంలో భారతీయ జనతా పార్టీ తరఫున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పనిచేసిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫోడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి, భాను ప్రకాష్, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# జులై 15లోపల పంటల బీమా చెలించాలి

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతులు జులై 15లోగా పంటల భీమా చెల్లించాలని ఏవో బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. యస్.మైదుకూరు మండలంలోని గంజికుంట రైతు సేవా కేంద్రం పరిధిలోని గంజికుంట మరియు లెక్కలవారిపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మైదుకూరు, మండల వ్యవసాయ అధికారి శ్రీ. ఈ. బాల గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క రైతు సేవా కేంద్రంలో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోమని రైతులకు సూచించారు.మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు గురించి వివరించారు. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. నోటిఫైడ్ పంటలకు పంటల భీమా చెల్లించాలని కోరారు. ప్రతి రైతు పంటల భీమా గురించి అవగాహన పొందాలి అన్నారు.పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా నోటిఫైడ్ పంటలకు భీమా ప్రీమియం డబ్బులు ఆయా కంపెనీలకు రైతు వాటా ప్రీమియంను రైతులు చెల్లించాలి అన్నారు. 2025 ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి పొందిన లేదా నోటిఫైడ్ చేయబడిన పంటలకు భీమా ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. భీమా పథకం కింద కేటాయించిన పంటలు వేరుశనగ, పత్తి, అరటి, టమోటా, నిమ్మ, పంటలకు కూడా జూలై 15వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. వేరుశనగకు ఎకరాకి 560 రూపాయలు, పత్తి పంటకు ఎకరానికి ?2,000, అరటికీ ఎకరానికి 3025 రూపాయలు, చిని నిమ్మకు ఎకరానికి 2750 రైతులు ఇస్కోటోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరు మీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకులో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియంను సంబంధిత బ్యాంకులే ఇన్సూరెన్స్ కంపెనీకి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# దుకాణాలపై స్పెషల్ డ్రైవ్

**' విద్యాసంస్థల వద్ద 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల నమ్మకం నిషేధం**

**స్కూళ్ళు, కాలేజీలకు సమీపంలో ఉన్న షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు**

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద 100 మీటర్ల దూరంలో సిగరెట్ మరియు పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించడం నిషేధించడమైనదని, 'ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్' స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా బుధవారం పోలీసు అధికారులు తమ పరిధులలోని ఆయా పాఠశాలు, కళాశాల, విద్యా సంస్థలను సందర్శించి 100 మీటర్లలోపు టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, కైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని షాప్ నిర్వాహకులకు తెలిపారు. విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయించే షాపుల యజమానులకు సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించారు. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఉద్దేశించిన కార్యక్రమమని పోలీసు అధికారులు తెలిపారు. యువత భవిష్యత్ ని కాపాడేందుకు ఈ తరహా నిషేధిత పదార్థాల వినియోగాన్ని నిరోధించాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి యువతను పాడు చేసే మత్తు పదార్థాలు , అక్రమంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉండి విక్రయాలు జరిపినా పొగాకు ఉత్పత్తుల చట్టం ప్రకారం ఆ షాపులను సీజ్ చేసి , షాపు యజమానుల పై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# జీవితాన్ని మార్చే ఆయుధం చదువే

**– తల్లిదండ్రులు తమ పిల్లలకిచ్చే గొప్ప బహుమతి విద్య – కడప పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి**

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం చదువు మాత్రమే అని కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నారాయణ స్కూల్ లో ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్. శ్రీనివాసులు రెడ్డి, ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే గొప్ప బహుమతి విద్య అని, పేదరికం కారణంగా చదువు కు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు సాయం అందించడం చాలా సంతోషకరమన్నారు. అలాగే సాంస్కృతిక, ఆటల పోటీల్లో ప్రతిభ కనపరచిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా నారాయణ విద్యా సంస్థల ఛైర్మన్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బిడ్డ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రెండు చక్రాలుగా ఉండాలని కోరారు. ఏపి



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో విద్యార్థులకు ప్రధానమైన తల్లికి వందనం ద్వారా లబ్ధి చేకూరిందని, ఆ మాట తల్లిదండ్రుల నుంచి వినడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# దుత్తాయపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం వేమలూరు పంచాయతీ పరిధిలోని దుత్తాయపల్లె గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కడప డిసిసిబి ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి గ్రామస్తులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు బాణసంచాలు కాల్చి దారి పొడవునా ఆయనకు గులాబీలతో పూలవర్షాన్ని కురిపించారు అనంతరం పూలమాలవేసి శాలువా కప్పి గ్రామంలోకి ఆహ్వానించారు అనంతరం సూర్యనారాయణ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అన్నా! అంటూ అడిగి తెలుసుకున్నారు ఓ మహిళ నా భూమిని ఆన్లైన్ లో నా పేరు మీద కు మార్చుకునేందుకు కృషి చేయాలని కోరగా వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం చేయాలని కోరారు అదే మాదిరిగా అట్లూరులోని కస్తూర్బా స్కూల్ లో విద్యార్థులను చేర్పించాలని అడగగా స్పందించి సంబంధిత అధికారి తో ఫోన్ లో మాట్లాడి అడ్మిషన్ ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను



ప్రజలకు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య, రొండా చంద్రశేఖర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, గంగిరెడ్డి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కలసపాడులో దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న సిఐటియు

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొన్న సిఐటియు.. ఏఐటియుసి.. వ్యవసాయ కార్మిక సంఘం.. ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్వాడి.. వర్కర్స్ ఆశ వర్కర్స్ ఆయాలు..ఉపాధి కూలీలు.. ..రైతులు.. ఆటో కార్మికులు.. భవన కార్మికులు.. కలిసి భారీ ర్యాలీగా కలసపాడులో మూడు రోడ్ల కోడలు వద్దనుండి ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు చేరి ధర్నా చేయడం జరిగింది అలాగే ఎమ్మార్వో మధురవానికివినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు అంగన్వాడి మేరీ మాట్లాడుతూ మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు నిర్లక్ష్యం చేస్తున్న ఈ కాలంలో నిత్యవసర వస్తువు ధరలు కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు పెరిగాయి అంగనవాడి కార్మిక కోడ్ రద్దు చేయాలి ఐ సి డి ఎస్ కు బడ్జెట్ పెంచాల అని ఉద్యమాల ద్వారా తెలియపరిచిన ప్రభుత్వాలు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అంగన్వాడి బాల సంజీవిని యాపులు పనిచేయలేక అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని మినిట్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయలేదు మినీ వర్కర్లు జీవో ఇవ్వలేదు అన్ని యాప్లు కలిపి ఒకే యాప్ చేస్తామని అన్నారు అంగన్వాడి వర్కర్స్ అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తి ఇస్తాము అని చెప్పుకోవడమే తప్ప ఏది అమలు చేయలేదని అన్నారు వ్యవసాయ కార్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురయ్యామాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటీకరణ విధానం విధానాలను వేగంగా అమలు చేస్తున్నది కార్మిక చట్టాలను మారుస్తూ కార్మిక హక్కులను హరిస్తున్నాడని అని అన్నారు ఉపాధి కూలీలకు 200.. రోజులు పని దినాలు పెంచాలి రోజు కూలి.600/ లుఇవ్వాలని ప్రమాదంలో చనిపోయిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం గ్రామీణ పేదల వలసల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలి అలానే అంగన్వాడి 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉన్న మోడీ ప్రభుత్వం లో ఇది ఎక్కడ అమలు కానీ పరిస్థితి నెలకొంది అన్నారు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి పని గంటలు పెంచే విధానాన్ని తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు అందులో నేనున్నాను ముందు అంటూ



రాష్ట్ర ప్రభుత్వం కూడా అందరికంటే ముందుగా 10 గంటల కార్మికుల పనిగంటలు విధానం పెంచడం దారుణం అన్నారు ఆశ వర్కర్ భవన కార్మికులు వారి సమస్య పరిష్కరించాలని బుధవారం జరిగినటువంటి ఈ యొక్క సమ్మెను విజయవంతం చేయడం జరిగింది తక్షణమే కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమ్మెకు మద్దతుగా పాల్గొన్న ఏఐటిసి మండల కార్యదర్శి జి సునీల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటు పురం చేస్తూ కార్పోరేట్ శక్తులకు దారతత్వం చేసే విధానాలు తీసుకు వస్తున్నాడు అన్నారు కార్మికుల హక్కులు హరించే విధంగా కొత్త చట్టాలను నాలుగు లేబర్ కోణం తెచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా ఇప్పటికైనా మోడీ విధానాలు మాని కార్మికులకు సేస్కరమైన విధానాలు తీసుకురావాలని ఆయన అన్నారు పాల్గొన్నవారు సిఐటి మండల అధ్యక్షురాలు మేరీ జిల్లా కమిటీ సభ్యురాలు విజయమ్మ ఆశ వర్కర్ మండల అధ్యక్షురాలు రజిని అవాజ్ కమిటీ మండల అధ్యక్షులు నాగుర్వలి హుస్సేన్ పీరా ఏఐటిసి గుడిమ సునీల్ మండల కార్యదర్శి ఆశ వర్కర్ అంగన్వాడి ఆయాలు ఆటో ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## పోరుమామిళ్లలో ఘనంగా పీర్ల పండగ

### భారీగా పాల్గొన్న ప్రజలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో పీర్ల పండుగ చివరి రోజు (బుధవారం) జన సందోహం మధ్య ఘనంగా జరిగింది. పట్టణంలోని ఉద్దికట్ట వీధి మరియు ముస్లిం కోట వీధులలో పీర్ల పండుగను కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉద్దికట్ట వీధి మరియు ముస్లిం కోట వీధులలోని పీర్లను, గుమ్మటాలను పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. పీర్ల పండుగను తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి భారీగా భక్తులు ప్రజలు పాల్గొన్నారు. వైశ్య బజార్‌లో ఊరేగింపు సందర్భంగా కులమతాలకు అతీతంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని మొక్కులను తీర్చుకున్నారు. ముగ్గురు పెద్దపులి వేషాలు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. ప్రజలు వారిని ఆసక్తిగా తిలకించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కలసపాడు ఎస్ఐ తిమోతి మరియు పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి

### ఎంపీడీవో రఘురాం



వల్లూరు, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడంలో మండల సభ భవనంలో అన్ని శాఖల అధికారులు సచివాలయం సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ పంచాయతిలకు ఏఏ మార్గాల ద్వారా ఆదాయం వస్తుంది వచ్చిన ఆదాయాన్ని ఎలాంటి పనులకు ఖర్చు చేయాలనే దానిపై ప్రణాళికలను రూపొందించాలన్నారు అందుకోసం ఆయా శాఖల అధికారులు ప్రజల అవసరాలు మేరకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్స్ శ్రీధర్ అరుణ్ కుమార్ డిజిటల్ అసిస్టెంట్ దివ్య పంచాయతి పురోగతి సూచికలోని అంశాలపై వివరించారు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనను ఏ విధంగా అంచనా వేయడం జరుగుతుందని దానిపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతి కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో విద్యుత్ బకాయిలు చెల్లించండి నాణ్యమైన విద్యుత్ పొందండి

### విద్యుత్ మేళలో డిఈఈ శ్రీకాంత్



దువ్వూరు, మేజర్‌న్యూస్ : రైతులు, గృహ వినియోదారులు విద్యుత్ చార్జీలు సకాలంలో చెల్లించి నాణ్యమైన విద్యుత్ పొందాలని మైదుకూరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయితీ కార్యాలయం మండలంలోని విద్యుత్ సమస్యలపై మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, గృహవినియోదారులు, వారి సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు అందజేశారు. విద్యుత్ వినియోగదారులు సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అలాగే మండలంలో పాత బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. విద్యుత్ మేళలో నలుగురు సమస్యలపై 14 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వెంటనే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ శివకుమార్, మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్ కుమార్, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.